**యేసుక్రీస్తు అందరికీ ప్రభువు** అపొ॥కా॥

*CHRISTAVANAADU Telugu Fortnightly*
*Circulated in Andhra Pradesh*


*17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION,*
*BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40*

*RNI APTEL /2006/17980*
*e-mail : christavanaadu@yahoo.co.in.*

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 15 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 మార్చి 16-31 పేజీలు : 8 వెల : రూ. 5/-




ప్రియమైన దేవునివారలారా!

నేటి సమాజంలో "రక్షణ"అనుమాటకు పరిపరివిధాల అర్థాలు చెబుతారు. సృష్టిలో ఒక్కొక్కరు ఒక్కొక్క విధమైన రక్షణానుభవాలను గూర్చి మాట్లాడుతారు. రాజకీయ పార్టీలకు వారి నాయకుని యొక్క తెలివి తేటలు, పరిపాలనా విధానాలే రక్షణ అని నమ్ముతారు. ఇదెంతా వరకూ నిజమని మనమాలోచిస్తే ఇప్పటికే ఎన్నో రాజకీయపార్టీలు పుట్టినా అనేకం గుర్తింపు పొందనివి వున్నాయి. మరికొన్నయితే కాలగతిలో కనబడకుండా పోయినవి వున్నాయి. అందువలన నాయకులు పార్టీని రక్షింపలేని విధం అనేకసార్లు మనకు కనబడుతుంది. ధనం రక్షిస్తుందనుకుంటే ఒకప్పుడు బీదలు ధనవంతులగుటవారే తిరిగి తమ అంతస్తులను కోల్పోవుటను చూస్తున్నాం. కీర్తిని తమకు రక్షణ భావించువారెందరో తరువాత తరాలలో తమ ప్రభావాన్ని కోల్పోవుటను చూస్తున్నాం. ఇలా మనం ఆలోచిస్తూపోతే ఈ జీవిత కాలంలోనే మనం సంపాదించుకున్నవేవి మనకు రక్షణగా, తోడుగా నిలువలేక పోతున్నాయి. ఈ జీవితం తరువాత మరో గొప్ప జీవితం మానవులకుందని చెబితే నమ్మేదెవరు? బైబిలును ప్రేమించి చదివి గ్రహించుక్రైస్తవులు తప్ప. ఈ లోకంలో మనకు రక్షణ అనుకునేవేవైనా కనీసం మన జీవనయాత్ర భూమిపై ముగిసేవరకైనా ఉంటాయని నమ్మకంతో జీవించగలమా? అలాంటి నమ్మకం మానవులకుండుట అసాధ్యం. ఎందుకనగా ఇప్పటి యాంత్రిక జీవన విధానంలో పరుగుతో కూడిన పోటీతత్వం పెరిగిందనుట అతిశయోక్తికాదు. అటువంటి విపత్కర పరిస్థితులలో జీవిస్తున్న మనకు ఆదరణ లభించునది ఆధ్యాత్మికతలోనే సుమా!

ఆధ్యాత్మిక తత్వం అలవర్చుకున్నవారు ఎక్కువున్న ప్రాంతాలు ఎంతో శాంతివంతంగా ఉండుటను చూస్తున్నాం. అటువంటి వారు పరిసర ప్రాంతీయులందరికీ ఆదర్శప్రాయులుగా ఉంటూ వారిని తగిన సమయమందు ఆధ్యాత్మికతలోనికి నడిపించుటకు ఇష్టపడ్తారు. మానవ జీవితాలలో కలిగే అనేక సంఘర్షణలకు సంతృప్తికరంగా సమాధానాలను ఇచ్చి శాంతిపథం వైపు నడిపేది ఆధ్యాత్మికతా ధోరణనే విషయం ఆస్తికులకు తెలిసిందే. ఆధ్యాత్మికతలో క్రైస్తవ్యం ఎంతో భిన్నంగా కనబడుతుందనేది మనకు తెలిసిందే. సమాజంలో భక్తులలో అధిక శాతం వారు తమ పాపాలకు ప్రాయశ్చిత్తంగా బలులు అర్పిస్తూ పాపాలకు రక్షణ పొందినట్లు భావిస్తూ ఉపశమనం పొందుతారు. మనకైతే తండ్రియైన దేవుడే తన ప్రియ కుమారున్ని ఈ లోకానికి పంపి శిలువపై బలి అర్పించి సర్వలోకులను పాపాలనుండి రక్షించినట్లు తెలుసు. ఈ రక్షణకు అంతం లేదు. శాశ్వత రక్షణ. ఈ యుగం నిలుచునంతవర కూ అనగా ప్రభువు రాకడ వరకూ కాపాడే నిత్యరక్షణ. ఇది మనలను నిత్యము రక్షించేదని గ్రహించి భయభక్తులు కలిగి వుండాలి.

అంతగొప్ప రక్షణను పొందిన మనలో అనేకులు రక్షణ విషయంలోను, దేవుని పనుల యందును ఎంతో నిర్లక్ష్యతను అగుపర్చుట చూస్తుంటాం, వింటుంటాం. వారలా భావించుటకు కారణం వారికి దేవునిగూర్చి బోధించే బోధలో పసలేదని సుళువుగా

2లో...

## విశాఖ ఉక్కులో సింటర్ ప్లాంట్

*క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం : ప్రపంచంలో ఉత్తమ స్టీల్‌ప్లాంటుగా విశాఖను తీర్చిదిద్దేందుకు రూ.687 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సింటర్ ప్లాంట్ పనులను విఎస్‌పి చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ వై.శివ సాగరరావు ప్రారంభించారు. సుమారు 28 నెలల్లో ఈ ప్లాంటు ద్వారా పనులు ప్రారంభించనున్నామని ఆయన తెలిపారు. రష్యా దేశానికి చెందిన ట్యాజ్‌ప్రో మెక్స్ పోర్టుతో పాటు కలకత్తాకు చెందిన మెక్‌నల్లీ భారత ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌లు*

2లో...

## సత్యం ఐటిని ప్రారంభించనున్న వైఎస్




వివరాలు 2లో...

## పాస్టర్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో

### ఇది ఇప్పుడే లేకపోతే మరెన్నటికీ లేదు....

**ఘనంగా జరిగిన** మూడురోజుల శిక్షణా సదస్సు



*క్రైస్తవనాడు విశాఖపట్నం: క్రీ॥శ॥ 2007 మార్చి 20 నుండి 22 వరకు కళావాహిని ఆడిటోరియం పోర్టు స్టేడియం గ్రౌండ్స్‌నందు మూడురోజుల శిక్షణా సదస్సు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో సదస్సు మూడురోజులు చక్కని క్రమంలో జరిగింది. ఆంధ్రా అంతటినుండి అనేక ప్రాంతాలవారు పాల్గొని సదస్సు ఘనంగా జరుగుటకు కారణమయ్యారు. సదస్సునందు సేవకులు మరిబలంగా సేవచేయుటకు మార్గదర్శకాలను బోధించారు. విదేశీ బోధకులు అక్కడ కూడిన*

2లో...

**మూడురోజుల దైవసేవకుల సదస్సు**

**2007 మే 1,2,3 తేదీల్లో**


వాక్యోపదేశకులు
అపొ॥ **యనమల ఐజక్** గారు

ప్రభువు సేవకు పిలుపు కలిగి సంపూర్ణ సమర్పణతో సేవచేయుచున్న దైవసేవకుల కోసం సేవకుల సదస్సును ఫెయిత్ హోమ్ చర్చిలో మూడురోజులు ఏర్పాటుచేయడమైనది. ఇందులో అపొస్తలుల యొక్క బోధను, క్రమమును, ఉపదేశమును దైవజనులు అపొ॥ **యనమల ఐజక్** గారు, వారితో వున్న సేవకులు బోధించెదరు. దీని ద్వారా మీరు చేయుచున్న పరిచర్యలో అద్భుతమైన మార్పు కలిగి ప్రభువు సేవలో ఆత్మలు సంపాదించుటలో పరిశుద్ధాత్ముడు మీ సేవాజీవితంలో గొప్ప మలుపు త్రిప్పును. ఉత్సాహవంతులైన దైవసేవకులు మా ఆహ్వానాన్ని అందుకొని పాలుపొందవలసిందిగా ప్రేమతో ఆహ్వానించుచున్నాము. పాలుపొందువారు ఏ సంస్థలో చేరక స్వతంత్రంగా ఉంటూ విశ్వాసంతో సేవచేయువారై ఉండవలెను. రావాల్సిన వారు ముందుగా మాకు ఫోన్‌ద్వారా గానీ, లెటర్ ద్వారా గానీ తెలియపరచాలని ఆశిస్తున్నాం.

ప్రేమతో ఆహ్వానించువారు
**ఫెయిత్ హోమ్ మినిస్ట్రీస్**

సెక్టర్-1, ఎంవిపి కాలనీ, గ్రేటర్‌విశాఖ- 530 017,
**ఫోన్ : 0891-2531328**

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం** - కీర్తన




*(మొదటి పేజీ తరువాయి...)*

గ్రహించవచ్చును. అందువలన వారు దేవుని పనులయందు ఆసక్తి కనబర్చక రేపు చూడొచ్చు, చెయ్యొచ్చు అని వాయిదాలు వేస్తారు. అలా అనుకునేవారెవరైనా రేపటికి ఈ లోకంలో ఉండగలరని చెప్పలేనివారే లేఖనాలప్రకారం అని గుర్తెరగాలి. మనందరి రక్షణకు ప్రణాళిక దేవునిదైతే దిగ్విజయంగా అమలుపర్చిన వారు మన ప్రభువైన యేసుక్రీస్తు. మనకోసమే కాదుగాని సర్వలోకుల పాపాలకోసం ఆయన శిలువపై బలియై తన పరిశుద్ధ రక్తం చిందించినట్లు లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. మనకోసం దేవుని చిత్తం సంపూర్ణంగా నెరవేర్చుటకు భూమిపైకి నేటికి సుమారు 2000 సంవత్సరాలకు పూర్వమే శరీరధారిగా వచ్చిన దేవుని కుమారుడాయనని తెలియని క్రైస్తవులెవ్వరు? తెలుసుకున్న వారందరూ ఆయన చేసిన రక్షణ కార్యం ఎంత గొప్పదో తమ బ్రతుకు కాలంలో ఒకసారైన సంపూర్ణంగా ఆలోచించాలి. లేనియెడల అటువంటివారెవరైనా మేము క్రైస్తవులని చెప్పుకొనుటకు ఆలోచించాలి.

**✶ దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని అసహ్యులును, అవిధేయులను, ప్రతి సత్కార్యము విషయమై భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు.**

క్రీస్తునంగీకరించిన వారెవరైనా ఆయనను మరియెక్కువగా తెలుసుకొనుటకు ఇష్టపడాలి. అందుకు వారు బైబిలును క్షుణ్ణంగా ధ్యానించాలి. తెలియనివి సంఘకాపరులను, పెద్దలను, విజ్ఞులను అడిగి తెలుసుకోవాలి. ఇందుకు భిన్నంగా తమ బాగోగు లను గూర్చియే చర్చిల కు వస్తూ ఎల్లప్పుడు తమ కొరకు మాత్రమే ప్రార్థనలు చేస్తూ జీవితం ముగించు కున్న వారు క్రీస్తుకు చేసిన మేలేమిటి? వారిని వారే పరీక్షించుకోవాలి. ఆశీర్వాదానికి నోచుకోవాలి.

**✶అందరును తమ స్వకార్యములనే చూచుకొనుచున్నారు గాని యేసుక్రీస్తు కార్యములను చూడరు.**


పై దేవుని వాక్యం మనలో అనేకులకు ఎంతో హెచ్చరికగా కన్పించుటలేదా? ఇకపైనా యేసు క్రీస్తును గూర్చి చేయవలసిన కార్యలున్నాయని గుర్తెరగాలి. అవి తెలుసుకుంటూ చేస్తూ మన బ్రతుకు కాలం ముగించుకోవాలి. అట్లు చేయక బ్రతుకుకాలం ముగించుకుంటే వారు క్రీస్తుకార్యాలను ఏమాత్రం ఆలోచింపనివారేనని గ్రహించుకుందాం. బైబిలునందు దేవుడు ఒక క్రమం ఏర్పరచారు. క్రమం ఎరిగి మన జీవితాలను ధన్యతను పొందువిధంగా మలచుకుందాము. ఆ క్రమాన్ని ఇహమందు పాటించని వారిని ప్రభువేమంటున్నారో చూడండి.

**✶ అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను. అక్రమము చేయువారలారా నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును.**

ఇకపైనైనా బ్రతుకుకాలంలో సర్వలోకం కోసం తన ప్రాణాన్ని పెట్టిన మన ప్రభువైన యేసు క్రీస్తును రక్షణకర్తగా గుర్తుంచుకుంటూ అనుక్షణం నిరీక్షణతో, భయభక్తులతో గడపాలని గ్రహించుకుందాం. ఆలాగు జీవించువారికి ఆయన కృప తోడుగా ఉంటుందనేది లేఖన సాక్ష్యం. సమయముండగానే ప్రభువు కార్యాలను తెలుసుకుంటూ, నిర్వర్తిస్తూ బ్రతుకును క్రీస్తునందు పండించుకుందాము. రక్షణకర్తయైన దేవుడు సదాకాలం మనకును, ప్రభువు కార్యాసక్తి కలవారికిని తోడైయుండును గాక! ఆమెన్ (అట్లవును గాక)

గమనిక : ✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

# మూడురోజుల శిక్షణా సదస్సు


ఎన్.కృపారావు, పి.యేసుపాదం తదితరులతో ఎం.ఎ.పాల్.


తొలిపలుకులు....


ఆంధ్రాలో అనేక ప్రాంతాల నుండి సదస్సుకు హాజరైనవారు

*(మొదటి పేజీ తరువాయి...)*

కాపరులకు చక్కని తర్ఫీదునిచ్చినట్లు కూడిన కాపర్లు చెప్పుకుంటున్నారు. ఇటువంటి శిక్షణా సదస్సులు ప్రతినెలా జరిగితే కాపరులు మరింత బలపడతారని గ్రహించామని వారు చెప్పారు. ఆ విధంగా జరగాలంటే నాయకులు మరింత శ్రమించాలని వారు భావించారు. సదస్సుకు ప్రముఖులైన క్రైస్తవనాయకులు వచ్చి నిండుదనం తెచ్చారు. పాస్టర్ ఎం.ఎ.పాల్ ఏకార్యం తలపెట్టినా మేమున్నాం అని నాయకులుగా పరిగణింపబడే బ్రదర్ పి.యేసుపాదం, ఎన్. కృపారావు తదితరులు పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న వారికి సదుపాయాలలో ఏలోటూ రాకుండా ఆశ్చర్యకరంగా నిర్వహించిన ఎం.ఎ.పాల్ మరియు వారి సంఘస్థులు ఎంతైనా అభినందనీయులుగా వచ్చినవారు చెప్తున్నారు. గ్రేటర్ విశాఖలో క్రైస్తవ నాయకులంతా ఒకే త్రాటిపైకి వస్తే మన ప్రభువైన యేసుక్రీస్తు సువార్తకేం కొదువుంటుంది. అందరూ ఐక్యత కల్గి మరెన్నో కార్యాలు ప్రభువు కొరకు చెయ్యాలని ప్రార్థించవలసిన బాధ్యత విశాఖలో విశ్వాసులందరిపైనా ఉందని గుర్తిద్దాం! ప్రార్థిద్దాం!! ప్రభువు మనకటువంటి మంచి పరిణామాలు దయచేయును గాక! - ఆమెన్ (అట్లవునుగాక)-

# సత్యం ఐటిని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

*(మొదటి పేజీ తరువాయి...)*

క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం : దేశంలోనే అగ్రగామిగా వెలుగొందుతున్న ప్రముఖ ఐటి కంపెనీ సత్యం కంప్యూటర్స్ విశాఖ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించనున్నారు. నగరం నడిబొడ్డున వున్న ఈ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వమే స్థలాన్నిచ్చింది. కోట్లాది రూపాయల వ్యయంతో అనతికాలంలోనే అతి సుందరంగా నిర్మాణం జరుపుకొన్న ఈ ప్రాజెక్టు అనేకమందికి ఉపాధి కల్పించనుంది. విశాఖపట్నంలోనే అతి పెద్ద ఐటి పార్కుగా రూపుదిద్దుకున్న సత్యం ప్రారంభంతో వందలాది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని ఆశిస్తున్నారు.

# విశాఖ ఉక్కులో సింటర్ ప్లాంట్


*(మొదటి పేజీ తరువాయి..)*

సంయుక్తంగా ఈ ప్లాంటు నిర్మాణంలో పాల్గొంటున్నాయన్నారు. అనుకున్న సమయం కన్నా నాలుగైదు నెలల ముందు గానే ప్లాంటు పనులు పూర్తవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ ప్లాంట్ ప్రారంభించిన తరువాత విఎస్‌పి ఉత్పాదక సామర్థ్యం అనూహ్యంగా పెరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిపిఇ ఉపాధ్యక్షుడు ఆర్.ఎం.ఇష్మురతోవ్, మెక్‌నల్లీ భారత్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌సింగ్, ఎ.కె.బెనర్జీ పాల్గొన్నారు.


వశిష్ట యూనివర్సల్ మ్యారేజెస్

క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్స్ సంప్రదించండి



43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
|---|---|
| 1-9-286/2, బస్టాప్ దగ్గర, రామనగర్ గుండు, హైదరాబాద్-500044 ఫోన్:040-27074090, 9393608090, 9247802007 | 2-5-305/ ఐఐబి లేన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్-506001, ఫోన్:0870-3209080 9394608090, 93463 57360 |

శుభవార్త

పదిమందిని చందాదారులుగా చేర్పించండి. ఒక సంవత్సరం పాటు 'క్రైస్తవనాడు'ను ఉచితంగా పొందండి.

ఎడిటర్‌ను సంప్రదించండి 9849134647

ఉచితం!

'ప్రభువునందు నిద్రించిరి'
క్లుప్తంగా వ్రాసిపంపిన మరణవార్తల ప్రచురణ
ఉచితం... చందాదారులకు మాత్రమే
ఫోన్ : 9849134647, 0891-2760055, 9393121588

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 15 మార్చి 16 - 31, 2007

# ఏడాదికొకసారేనా...?

క్రైస్తవులు ప్రపంచవ్యాప్తంగా కొన్ని "రోజుల్ని" బహుఘనంగా జరుపుకొనుట తెలిసిందే. అలా జరుపుకొనుట తప్పా? ఒప్పా?అవి మనమాలోచిస్తే కొంత బాధ కలిగించిననూ అది ముమ్మాటికిని తప్పగానే కనబడ్తుంది. ఎందుకనగా ఆయన ఎల్లప్పడును ఆనందించమన్నట్లు లేఖనాలు సెలవిస్తున్నాయి. ఎల్లప్పడును ఆనందించువారే నిజ క్రైస్తవులని భావించవచ్చు. పూర్వపు రోజుల్లో మనుష్యులు ఏర్పరచుకొన్న కొన్ని దినాల్ని పండుగలుగా ఆచరించేవారని చరిత్ర మరియు బైబిలు సాక్ష్యమిస్తున్నాయి. దాన్ని ఆధారంగా చేసుకొని క్రైస్తవుల్లో కూడా కొన్ని రోజుల్ని ప్రాముఖ్య పండుగలుగా ఆచరించు సిద్ధాంతాలు బయల్దేరి ఉండచ్చు. వాటినే తదుపరి రోజుల్లో ప్రభుత్వాలు పండుగలుగా ప్రకటించియు ఉండొచ్చు. ఆ అజ్ఞాన కాలంలో క్రైస్తవులు ఆచరించారంటే అర్థం వుంది, కాని నేటి దినాల్లో బైబిలు బహు బలంగా బోధించబడుచున్నట్లు స్పష్టంగా కంటికి కనబడ్తుంది. అందున్న లేఖన సారాంశం అధిక శాతం ఎరిగిన వారుగా క్రైస్తవులంటున్నారు. ఎంత ఎరిగినను ఆ పాత పద్ధతులే ఆచరించడం శోచనీయం. ప్రభుత్వాలు వాటినే సెలవు దినాలుగా ప్రకటించవచ్చు. పాలకుల ఆలోచనలు వారికున్న పరిథిలో అమలుచేస్తారు. సెలవు దినాలు సెలవు దినాలుగానే వాడుకుంటూ ప్రతిక్షణం ప్రభువును ఘనపర్చుటే క్రైస్తవులకు ఆదర్శం కావాలి. అంతేగానీ ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఏ విషయంలో సెలవు ప్రకటించిందో ఆ దినాన్ని ఆ విషయం కొరకు వాడుట ఎంతవరకూ సమంజసమో ఇంకెప్పుడు మనం ఆలోచిస్తాం? ఇకపైనైనా ఆలోచించాలిగా, క్రీస్తు ప్రతిసంవత్సరం పుడ్తారా? ప్రతి సంవత్సరం మరణిస్తారా? ప్రతి సంవత్సరం తిరిగి లేస్తారా? ఇది ఆలోచించువారికి గొప్ప చోద్యంగా అన్పించక మానదు. లోకమంతా వారి వారి పద్ధతుల ప్రకారం చేస్తుంది కాబట్టి మనమూ అలాగే చేద్దామని తలస్తే క్రైస్తవ్యం యొక్క ప్రత్యేకతేమిటి?ఆయాదినాల్లో క్రీస్తుని తలంచు విధంగా మరి మిగతా దినాల్లో తలుస్తామా? అనేది మనకై మనమే ప్రశ్నించుకుని ఆలోచించుకోవాలి. ఇందులోనూ కొంతమేలు లేకపోలేదు. ఆ విధంగానైనా క్రీస్తు ప్రకటించబడుతున్నాడని అదే మేలని సంతోషపడేవారిగా కొందరైనా వున్నారు. ఈ విషయంలో పరిపూర్ణంగా ఆలోచిస్తే ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించడమే దేవుడు కోరేది. ఇకపైనైన మనమంతా సంవత్సరం పొడుగున క్రీస్తునందు ఆనందిస్తూ ప్రకటించడమే మంచిది కాదనువారెవరు?

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

3

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

బైబిలునందు భూమిని గూర్చి వున్న రెండు మూడు వచనాల వివరణే మనకు ఎంతో ఆశ్చర్యం కలిగిస్తే సంపూర్ణంగా తెలుసుకుంటే ఇంకెంత ఆశ్చర్యం కలుగుతుందో ఆలోచించండి. భూమి ఫలించుట వలన మానవ జాతితో పాటు అనేక జీవజాలాలు మనుగడ సాగిస్తున్నాయి. మిగిలిన జీవజాలానికి, మనకు వున్న వ్యత్యాసం మనం బాగుగా ఎరిగిన వాళ్లమే! అయినను నేటి దినాలలో టివిలలో, పేపర్లలో రైతులు పంటలు పండక వారి జీవితాలను అంతమొందించుకొనుట చూస్తున్నాం. వారలా చనిపోవుటకు ముందు ఒకసారైనా ఈ విషయం ఆలోచించాలి. అదేదనగా మనకు పంట సరిపడా పండలేదని చనిపోయేందుకు నిర్ణయించుకుంటున్నాం, కానీ భూమి ఎందుకు పండాలి అని ఎప్పుడైనా ప్రశ్నించుకుంటున్నారా? లేదనే చెప్పవచ్చు. ఎందుకంటే వారలాగున ఆలోచించువారైతే చనిపోయేంత కఠిన నిర్ణయాలు తీసుకోలేరు. ఈ విషయంలో మనకంటే మిగిలిన జీవ జాలాలే ఎంతో ఉన్నతంగా కనపడతాయి. అవి నివసించు ప్రాంతాన వాటికి ఆహారం లభించకపోతే అవి బలవంతంగా చనిపోవుట లేదు. బలవన్మరణం చెందుటకు ఈ జీవితంపై మనకేం అధికారం ఉంది. ఈ జన్మ మనం కోరితే రాలేదు. అందువల్ల మరణం దైవసంకల్పం వలన రావాలే గానీ మనకై మనం చనిపోవుటకు శరీరంలో ఏ పార్టు మనం చేయలేదు. మానవ వాణిజ్య సముదాయాల్లో ఏ అవయవం స్పేరుపార్టుల్లాగ లభించవు. ఎందుకంటే మానవ శరీరావయవాలను ఎవరూ చేయలేరు, చేయబోరు. మన శరీరాన్ని మనం ఆత్మరూపంలో దేవుని సన్నిధినున్నప్పుడు దేవుని దయాసంకల్పం వలన భూమిపై జన్మించుటకు అవకాశం దేవుడు ఇచ్చినట్లు బైబిలు చెప్తుంది. అలా జన్మించువారికి దేవుడే తన చిత్తప్రకారం శరీరాన్నిచ్చి భూమిపైకి పంపుతున్నట్లును బైబిలును బట్టి చెప్పవచ్చును. తరతరాలను లెక్కిస్తూ వెనక్కి వెళ్తే చివరకు భూమిపై ఇద్దరు మానవులు (మగ, ఆడ) మాత్రమే మిగులుతారనియు మనం సులువుగా చెప్పవచ్చును. వారి నుండే మానవజాతి విస్తరించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. బైబిలైతే ఆదాము, హవ్వలే సృష్టికి తొలి మానవులని చెప్తూ సంపూర్ణంగా సాక్ష్యమిస్తుంది. ఆదాము శరీరాన్ని దేవుడు భూమి నుండే నిర్మించినట్లు ఆదికాండంలో బైబిలునందు చూస్తాం. దేవుడు తన పిల్లలమైన మన కోసం భూమిని చేసినట్లు గ్రహించుకుంటున్నాం. అందును బట్టి భూమి మానవశరీరానికి కావలసిన మెటీరియల్ అందించునంత ఘనమైనదని మనం తెలుసుకోవాలి. భూమికి అటువంటి ఘనత బైబిలు ఆపాదించింది. భూమిని దేవుడెందుకు కలుగజేశాడో బైబిలు చెప్పినట్లు ఎవరూ చెప్పలేరు. భూమి ఉంది కాబట్టి దాన్ని పరిశోధించగలుగుతున్నారు కొంతైనా. ఎందుకుంది అంటే జవాబుండదు. జవాబు బైబిలు చెప్తుంది. భూమి ఎందుకు పండాలి? అని ఆలోచించువారు తక్కువగానే కనబడతారు. అలాంటి ఆలోచనలు కలిగిన రైతులెవరూ బలవన్మరణాలు చెందుటకు ఇష్టపడరు. ఎరువులు వేసి, మరింకేదో చేసి పండాలని కోరుకుంటారే గానీ దేవుని పరిపూర్ణంగా ఎరిగి ప్రార్థించి, పంటల దిగుబడి అధికంగా వచ్చునట్లు ప్రార్థించుటకు ఇష్టపడువారు బహు తక్కువగానే కనబడతారు. ఆధ్యాత్మికత అన్ని విధాలా మేలు కలిగిస్తుంది. ఒకప్పుడు అతి గొప్ప రాబడిచ్చిన భూములు తరువాత కొన్నేళ్లకు ఎందుకూ కొరగానివిగా మారుట మనమనేక చోట్ల చూస్తున్నాం. భూమి విస్తారంగా ఫలించి, మన జీవితాల్లో ఆనందాలు వెల్లివిరియాలంటే దేవుని గ్రంథం ఏమంటుందో చూద్దాం.

**✶*మేము 'మా' అన్నమే తిందుము 'మా' వస్త్రములే కట్టుకొందుము. నీ పేరు మాకు పెట్టి మా నింద తీసివేయుము అని చెప్పుదురు.... భూమిపంట అతిశయాస్పదముగానూ శుభ లక్షణముగానూ ఉండును*

పై దేవుని వాక్యం మనం గ్రహిస్తే ఆశ్చర్యం కలగాలి. మన సంపాదనతో కూడినదే మనదవుతుంది. మన సంపాదనతో కొన్నవే మన వస్త్రాలవుతాయి. అంటే పరుల సొమ్ముతో మన జీవితాలు గడుపుటకు ఇష్టపడరాదని మనం గ్రహించుకోవాలి. నేటి దినాలలో జనులలో దుర్మార్గం పెరిగి ఇతరుల చరస్థిరాస్తులను ఆక్రమించుకుంటూ తమ ఆస్తిపాస్తులను పెంచుకుంటున్న వారే అధికంగా కనపడుతున్నారని తెలియనిదెవ్వరికి? పైన చదివిన దేవుని వాక్యానికి బిన్నంగా అనేకచోట్ల అక్రమం విస్తరించుటచే భూమి పండుట లేదని గ్రహించవచ్చు. లేదా దేవుని వాక్యానికి లోబడి దేవుని ఘనపరచి ఆయన నామానికి విలువిస్తే భూమి పంట మనం అతిశయించేంతగా పండుతుందని దేవుని వాక్యం సెలవిస్తుంది. మనలో అనేక శుభ లక్షణాలు కనబడతాయని కూడా తెలుస్తుంది. మానవులు ఏమీ చేయలేని పరిస్థితులేర్పడినప్పుడే దేవుని తలంచువారిగా ఉంటున్నారు. అలాకాక ముందు నుండే దేవుని యందు భయభక్తులు కలిగి పై వాక్యం ప్రకారం మన జీవితాలను మలచుకుంటే దేవుని ఆశీర్వాదాలకు పాత్రులమవుతామని తెలుసుకుని మసలుకుందాం. అట్లు చేయకపోతే అనేకచోట్ల క్షామం ఏర్పడి మన మనుగడ క్షీణించుటకు అవకాశం ఎక్కువని భావించవచ్చును. క్షామం ఏర్పడుటకు కారణాలను బైబిలు ఎలా చెప్తుందో చూద్దాము. దేవుని దేవునిగా మహిమపరచువారు నేటి దినాలలో బహు తక్కువగానే కనపడుతున్నారనుట అతిశయోక్తి కానేరదు. అంటే ఆయన దేశముల మీదకు కరవు రప్పించుటకు కారణం దేవుని దేవునిగా మహిమ పరచకపోవుటయే అని బైబిలునందు స్పష్టంగా తెలుస్తోంది. దేవుని మాటలు విని గ్రహించి పాటించకపోవుటే దేవుని కోపానికి కారణంగా బైబిలు చెప్తుంది. దేవుని మాటలు వినకపోతే...

**✶యెహోవా మీ మీద కోపపడి ఆకాశమును మూసివేయును; అప్పుడు వానకురియదు; భూమి పండదు.**

ప్రియులారా! భూమి ఎందుకు పండదు అనుదానికి బైబిలిచ్చిన వివరణ మీరు చదివారు. మనమెలా ఉంటే పండుతుందో కూడా చూద్దామా మరి....

దేవుని మాటలు విని గ్రహించి ఆచరిస్తే...

**✶*మీ దేశమునకు వర్షము, అనగా తొలకరివానను, కడవరి వానను దాని దాని కాలమున కురిపించెదను. అందువలన నీవు 'నీ' ధాన్యమును, 'నీ' ద్రాక్షారసమును 'నీ' నూనెను కూర్చుకొందువు. మరియు 'నీవు' తిని తృప్తి పొందునట్లు 'నీ' పశువుల కొరకు 'నీ' చేలయందు గడ్డి మొలిపించెదను*

ప్రియమైన దేవునివారలారా! భూమి, సృష్టి ఆయన ఆజ్ఞను ఎంతో చక్కగా నెరవేర్చుతు న్నాయని సృష్టిని గూర్చి ఆలోచిస్తే సులువుగా అవగాహన అవుతుంది. భూమిని గూర్చియు, సృష్టిని గూర్చియు లేఖనాలను పరిశోధిస్తూ ముందుకు సాగుదాం.


గమనిక : ✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

# KSM


**MARRIAGE BUREAU**



**TRAVELS (Abroad Services)**



**MARINE ACADEMY**



D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S., Visakhapatnam, A.P. **Phone : 0891 - 2520714, Cell :98850 73965**

## మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి

*మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.*

**ఫోన్ : 98491-34647, 0891-2760055, 9393121588**

# పాతదైపోయిన కొత్త సంవత్సరం! – సైమన్ డేనీ

**(గత సంచిక తరువాయి...)**

యవ్వన వయస్సులో కాడి మోయడమంటే ఏసీ కారుల్లో తిరగడం కాదు, పెళ్ళి కొడుకులా తయారై మోటార్ సైకిల్ మీద తేలిపోవడం కాదు. నీవల్ల, నీ కుటుంబం వల్ల నీ సంఘం ద్వారా దేవునికేమైనా దమ్మిడి విలువ చేసే మహిమ ఏదైనా వస్తుందా? అదే బాటమ్ లైన్! నశించి పోతున్న ఆత్మల్ని ఎన్ని రక్షిస్తున్నావో అన్నదే అసలు సంగతి. నీ చేతి కున్న వాచీలో పదిరూపాయలు బాటరీ ఒకటి వేస్తే, అది చచ్చేవరకు నీ వాచీని తిప్పుతుంది - నమ్మకం అంటే అది. బాధ్యత, ధర్మం నెరవేర్చాలి అంతంలో లూకా, 20:17, 28 వినాలని వుందా! అయితే ఆయన రాజ్య విస్తరణ కొరకు కష్టించి పనిచేయి-రిటైర్ మెంట్ లేకుండా! యవ్వన వయస్సులో వున్న నా ప్రియబిడ్డలకు సేవలో ముందుకు కొనసాగండి. డబ్బుకోసం చింతించకండి. బస్సెక్కడానికి లేకపోతే నడిచివెళ్ళడానికి సిద్ధపడండి. ఎండగా వున్నప్పుడు "కారు వుంటే బాగుండును" అనుకోవద్దు. ఎండగా వున్నా, వర్షం వచ్చినా, నీకు కావల్సింది కారు కాదు గొడుగు! ఎవర్నో చూసి వ్యసనపడొద్దు దురాశ దుఃఖానికి చేటు. మనుషులను నమ్మవద్దు 1 తిమోతి 6:17. సుఖముగా అనుభవించడానికి <u>సమస్తమును</u> మీ లిస్టు ఇక్కడ పెట్టుకోండి- ధారాళంగా దయచేయు దేవుని యందే నమ్మకముంచుడి...

విశ్వాసంతో జీవించండి అంటే ఆత్మీయ కళ్ళతో చూటడం. విశ్వాస జీవితం అంటే చచ్చిన తరువాత వచ్చే జీవకిరీటం మాత్రమే కాదు. ఈ లోకంలోనే మీరు బ్రతికుండగానే తలగా బ్రతకడం - తోకలా కాదు. ఈ లోకంలోనే మీరు "ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.

సర్వాధికారముగల, లోకమును జయించిన యేసు తోటి పనివారలారా, దేనికి జంకడం, భయపడడం, సిగ్గుపడడం! మిమ్మల్ని కించపరచువారికి దూరంగా వుండండి. దేవుని సేవ మీద గౌరవం లేనివారికి దగ్గరగా వుండవద్దు. ప్రతీ నిమిషం దేవునితో మాట్లాడండి. దేవుని వాక్యం మీ నోటిలో ఎప్పుడూ వుంచుకోండి.

సేవలో ముదుర్లు వుంటారు. గొప్ప అనుభవం, అనుభవాలున్న వారుంటారు గాని మీరు నేర్చుకోవలసింది వారినుండి కాదు. యేసుపాదాల సన్నిధిలో కూర్చుని ఆయన చెప్పింది వినండి. ఆయన మీతో చెప్పినది చేయండి. కారులో తిరుగుతూ కాకమ్మ కథలు చెప్పే సంస్థ నాయకుల విషయంలో బహు జాగ్రత్తగా వుండండి. మొన్న క్రిస్మస్‌కి ఒక పెద్ద బాపిస్టు చర్చిలో వాక్యం చెప్పడానికి ఆహ్వానిస్తే, వస్తానని చెప్పి, చివరిలో "కారు పంపండి వస్తాను" అన్నాడట ఒక పెద్ద పాస్టరు గారు. అదే చర్చికి నేను సిటీ బస్‌లో వెళ్ళి సుమారు 400 మందికి క్రిస్మస్ సందేశాన్ని అందించాను.

కోత విస్తారమే గాని పనివారు తక్కువ. నీ సంగతి ఏమిటి?

## మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి

**మీ సంఘం/సంస్థ కోసం 'క్రైస్తవనాడు'లో పేజీ, అరపేజీ, పావుపేజీ ప్రకటనల కాంట్రాక్టు కొరకు సంప్రదించండి. కాంట్రాక్టు ఆరు నెలలు/ ఆ పైబడినదై ఉండాలి.**

<u>సంప్రదించండి! బలపరచండి!!</u>

ఆసక్తిగల వారు 'క్రైస్తవనాడు'లో ఒక పేజీకి సరిపోయే ప్రకటనలు తీసుకువచ్చి తగిన ఆదాయం పొందండి.

**శుభాకాంక్షలు:**

పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగరోజులు, శుభవార్తలు మొదలగునవి కేవలం రూ.600లకే మీ క్రైస్తవనాడులో ప్రకటించండి! ఆరు నెలల పాటు పత్రిక ఉచితం. ప్రకటించుకునే అవకాశం మూడుసార్లు (పై వాటిలో ఏవైనా సరే)

<u>**క్లుప్త ప్రకటనలు:**</u>

పోస్టుకార్డు మీద ఒకవైపు రాసి పంపించే ఏ ప్రకటనైనా క్రైస్తవనాడులో రూ.300లకే ప్రచురిస్తాం.

**ఫోన్ : 98491-34647, 0891-2760055, 9393121588**

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ–టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7–30 గంటల వరకు
మా–టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ–టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7–30 గంటల వరకు
మా–టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ–టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7–30 గంటల వరకు
మా–టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6–30 గంటల వరకు
మా–టి.విలో జాషువా గూటాం ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6–30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ–టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7–30 గంటల వరకు
మా–టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ–టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7–30 గంటల వరకు
మా–టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా–టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ–టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7–30 గంటల వరకు

**శనివారం**

ఈ–టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
జడ్–టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7–30 గంటల వరకు
మా–టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6–30 గంటల వరకు
మా–టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6–30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6–30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6–30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ–టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8–30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు

- ఎడిటర్



## అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం... 2

# సంఘాలలో...కూటములలో... కాపరుల విశ్వాసుల బాధ్యత

(గత సంచిక తరువాయి...)

కాపర్లదొకతీరు...విశ్వాసులదొకతీరు చందాన సంఘాలు ఉండరాదని నిరంతరం మనం గుర్తుంచుకోవాలి. అలా కొన్నిచోట్ల ఉన్నందున ఎందరో మనల్ని విమర్శించుటను వింటుంటాం. అందరూ యేసుక్రీస్తును మాత్రమే చూచువారిగా జీవించాలి. సంఘాలు లోకానికి క్రీస్తును చూపించగలగాలి. ప్రతి విశ్వాసి తమ తోటివారికి ప్రభువు చేసిన కార్యాలు ప్రకటించాలి. సందేహాలుంటే సాత్వికంతో తీర్చుటకు ప్రయత్నించాలి. తెలియని యెడల వారి కాపర్లయొద్ద వారికి సందేహ నివృత్తి చేయాలి. ఇతరుల సందేహాలు వారి కాపర్లకు కూడా తెలియకపోతే తెలిసిన పెద్దలు, పండితులున్నారు. వారిని అడిగి సందేహాలు తీర్చాలి. మా కాపరులకు తెలియదు అందువలన వారు మమ్మును నడిపించుటకు అర్హులు కారు అని తలంచరాదు. అందరకూ అన్నీ తెలియాలని భావించకండి. కాపరులు కూడా తమకు తెలియని వాటిని విజ్ఞులనడిగి తెలుసుకోవాలి. లేనిపోని బేషజాలకు పోతే విశ్వాసులు సందేహాలను తీర్చువారివైపు ఆకర్షించబడి సంఘాభివృద్ధికి ఆటంక మేర్పడుతుంది. నేటి దినాలలో అనేక చోట్ల ప్రశ్నలతో సంఘాలను ఉక్కిరిబిక్కిరి చేయువారెందరో బయలు దేరారని తెలుస్తుంది. వారిని మనం తప్పు పట్టలేము. ఆ విధంగానైనా లేఖనాల గూఢార్థాలు బయల్పడతాయని గ్రహించుకుందాం. బైబిలు మరెక్కువ తెలుసుకొనుటకు దేవుడే వారిని లేపారని తలంచవచ్చుగా. వారివలనైనా బైబిలును మరెక్కువగా పరిశోధించుటకు ఆ అవకాశం దేవుడే మన బ్రతుకు కాలంలో మన కిచ్చారని సంతోషిస్తున్నవారే సంఘాలను అభివృద్ధి పరచగల సమర్థత కలిగినవారని తలంచవచ్చు. లేఖనాలను అనుదినం విశ్వాసులు ధ్యానించాలి. విశ్వాసులెప్పుడు ప్రభువును ప్రార్థనలో అడుగువారిగా మాత్రమే ఉండరాదు. ప్రభువుకార్యాలు తెలుసుకుంటూ చేయుటకు ఇష్టపడువారిగా విశ్వాసులుంటే అదే వారికి ఆశీర్వాదకారణంగా మారుతుంది. సంఘాలు బలపడతాయి. కాపరులు కూడా ఒకరిపై ఒకరు నిందలేసుకొనుట చాలా చోట్ల విన్పడుతుంది. అది మంచి పరిణామంకాదు. ఎవరిగొప్పలు వారు ఇంకొకరికి చూపించుటలో కనబర్చిన ఆసక్తి క్రీస్తు నెరుగని అనేకులకు క్రీస్తును కనపర్చుటలో చూపాలని గుర్తుంచుకోవాలి. కాపరుల మధ్య విబేధాల వల్ల వారికి ఒరిగిందేమీ ఉండదు కాని పరోక్షంగా సంఘాలకు నష్టం కలుగుతుంది. తద్వారా క్రీస్తునామం అన్యుల మధ్య దూషించబడుట మంచి పరిణామంకాదు. విశ్వాసులేమో క్రీస్తుకొరకు జీవిస్తూ తమ కుటుంబాలలో క్రీస్తు నెరుగని వారి కుటుంబాల్లో జరిగే శుభ, అశుభ కార్యాలకు కూడా వెళ్ళని వారుగా ఉంటున్నారు. వారలా వెళ్ళకపోవుటకు కాపరుల బోధలే కారణం కావచ్చునని అన్పిస్తుంది. విశ్వాసులు తమ కుటుంబాలలో కార్యక్రమాలకు వెళ్ళకపోతే, వీరి మాదిరికర జీవితం వారికి తేటగా కనబర్చకపోతే వారు క్రీస్తు వారుగా మారుటెట్లు? ఆలోచించండి! అలా వెళ్ళరాదని ఏకాపరైనా బోధిస్తే అతనికెంతమాత్రం దేవుని ప్రేమ, జ్ఞానం అర్థంకాలేదని సులువుగా చెప్పవచ్చు. దేవుని గ్రంథంలో వెళ్ళవద్దని చెప్పలేదు కాని వారి క్రియలలో (పనులలో) పాలివారై ఉండొద్దని చెప్పారు. అలా కార్యక్రమాలకు వెళ్ళని వారనేక చోట్ల కలరని తెలుస్తుంది. వారివల్ల క్రీస్తుకు ప్రయోజనమేమి ఉండదు. వీరు వెళ్తేనే కదా వారు వీరిలో గల వ్యత్యాసాన్ని చూడగలరు. క్రీస్తు నెరుగని దినాలలో గల మన జీవితం, క్రీస్తు నెరిగిన తరువాత బ్రతుకుచున్న జీవితం యొక్క తేడా ఇతరులకెలా తెలుస్తుంది. అందువల్ల ఇతరులు పిలిచే కార్యక్రమాలకు వెళ్ళి క్రీస్తు తమ జీవితాలలో చేసిన మార్పులను వారు తేటగా గుర్తించునట్లు భయభక్తులతో ఉండాలి. అలా ఉన్నప్పుడే ప్రభువైన యేసుక్రీస్తు మన జీవితాలలో చేసిన ఆశ్చర్యకర కార్యాలు వారికి తెలుస్తాయి. అప్పుడే కదా వారును క్రీస్తును గూర్చి ఆలోచించగలుగుతారు. వారి జీవితాలయందును క్రీస్తు మహిమను పొందుటకు ఇష్టపడువారిగా కొందరైననూ దేవునిచేత ఆకర్షించబడవచ్చు. విశ్వాసులకు దేవుడిచ్చిన బలవత్తర అవకాశంగా వాటిని మనం సద్వినియోగం చేసుకుందాం! ఆమెన్.

## తెలుసుకుందాం!

- 'రామన్ ఎఫెక్ట్'కు క్రీ॥శ॥ 1930లో నోబెల్ బహుమతి వచ్చింది.
- మెరుపు ముందు కనబడి, శబ్దం తరువాత వినబడుటకు కారణం... కాంతివేగం శబ్దవేగంకంటే ఎక్కువ.
- సూపర్ సానిక్ విమానం ధ్వనివేగం కంటే ఎక్కువ వేగంతో ప్రయాణిస్తుంది.
- ధ్వని వేగాన్ని మొట్టమొదట కనుగొన్నది డి.సి. మిల్లర్
- ధర్మామీటరలలో పాదరసం ఉంటుందని మనకు తెలుసు. శీతల దేశాలలో ధర్మామీటరులో ఉండేది ఆల్కహాల్.
- "నాటికన్ యూనిట్" లో సముద్రాల లోతును కొలుస్తారు.
- లైట్ ఆంప్లిపికేషన్ బైస్టిమ్యులేటెడ్ ఎమిషన్ ఆఫ్ రేడియేషన్ యొక్క సూక్ష్మరూపమే లేజర్ .
- "ఎక్స్" కిరణాల ద్వారా వేలిముద్రలను గుర్తిస్తారు నేర పరిశోధనలలో.
- "ఎక్స్" కిరణాలు, కాథోడ్ కిరణాలు లోహాలపై పడినప్పుడు విడుదలవుతాయి.
- లైట్ ఎమిటింగ్ డయోడ్ యొక్క సూక్ష్మరూపమే "లెడ్" (ఎస్‌టిడి) అనగానే మనకు గుర్తొచ్చేది టెలిఫోన్, ఎస్‌టిడి ఇంకొక రూపం సెక్సువల్లీ ట్రాన్స్మిటెడ్ డిసీజెస్.
- హెచ్ఐవి అంటే హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్.
- హెచ్ఐవి మానవ శరీరం వెలుపల కేవలం 15-30 సెకండ్ల వరకు మాత్రమే జీవించగలుగుతాయి.
- హెచ్ఐవిని క్రీ॥శ॥ 1983లో ల్యూక్ మ్యాంటగ్మాయర్ ప్యారిస్‌లో, క్రీ॥శ॥ 1984లో రాబర్ట్‌గాలో అమెరికాలో వేరువేరుగా కనుగొన్నారు.
- ఎక్వైయిర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సింక్రోమ్ యొక్క సూక్ష్మ రూపమే ఎయిడ్స్.
- హెచ్ఐవి పరిణామం 120 నానోమీటర్లు.
- భూకంపాలను గుర్తించే పరికరం భూకంపలేఖిని (సెస్మోగ్రాఫ్) భూకంపాలను కొలతను"రిక్టర్‌స్కేలు" పై కొలుస్తారు.
- క్రీ॥శ॥ 2005 ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం రోగాలు అధికంగా వున్న దేశం ఇండియా.
- ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకిన్స్‌కి ఉన్న రుగ్మత అమయోట్రాఫిక్ లాటిరల్ స్క్లీరసిన్ లేదా లౌగ్రెహిగ్ వ్యాధి.
- లోహాలలో భారీలోహం 'అస్మియం'.
- నీరు మూలంగా మొక్కలు కిరణజన్య సంయోగ క్రియలో ఆక్సిజన్‌ను విడుదల చేస్తున్నాయి.
- గంటకు 574.8 కి.మీ. వేగంతో ఫ్రాన్సుకు చెందిన వి 150 టిజివి రైలు ప్రయాణిస్తుంది. వేగంలో ప్రస్తుత ప్రపంచ రికార్డు ఈ రైలుదే! దీనికి ముందు ప్రపంచ రికార్డుకూడా ఫ్రాన్సు పేరిటే నమోదై వుంది. ఆ రైలు వేగం గంటకు 515.3 కి.మీ.
- ప్రపంచవింతలుగా నమోదైన కట్టడాలకు ప్రతిరూపాలు ఆస్ట్రియాలోని కారింథియా నగరంలోని మినీముండస్ పార్కులో ఉన్నాయి. 50వ యేట అడుగుపెట్టిన ఈ పార్కు విస్తీర్ణం 26వేల చ॥మీ. వాటిలో మన తాజ్‌మహల్ కూడా ఉంది. పార్కులో వీటిని ఎక్కడికి కావాలంటే అక్కడికి తరలించుకునే వీలుంది.
- రైట్ సోదరులు విమానంలో ప్రయాణించిన తొలితరం వారని మనకు తెలుసు. మరి బెలూన్‌లో గాలిలో పైకిలేచినవారు....జోసెఫ్, ఎటినీ మాంట్ గోల్ఫర్ క్రీ॥శ॥ 1783లో.
- పోప్ గ్రెగరీ క్రీ॥శ॥ 1582లో అక్టోబర్ ఐదవ తేదీని అక్టోబర్ 15వ తేదీగా మార్పుచేసి (సంస్కరణ జరిపి) అమలుపరిచారు.
- క్రీ॥శ॥ 1752 సంవత్సరం నుండి ఇంగ్లాండ్ దేశం గ్రెగోరియన్ కాలెండర్‌ను అమలులోకి తెచ్చింది.
- 400 సంవత్సరాలలో 97 లీఫ్ సంవత్సరాలు వస్తాయి.
- ప్రపంచంలో ఎక్కువ విశ్వవిద్యాలయాలున్న దేశం ఇండియా.

సేకరణ:- వై.ఎల్.రవిరాజు, గ్రేటర్‌విశాఖ




**బైబిల్ ప్రాముఖ్యత**

ఏప్రిల్ నెల నుండి...

మీ... మా...
క్రైస్తవనాడు
చందాదారులై
సువార్తకు
సహకరించండి
ఆధ్యాత్మిక మేలు
పొందండి

కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

సెల్ : 98491 34647

# మినిస్ట్రీలు

# చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-7

- ఎడిటర్

## ✶ తమ ఆస్తియే ప్రాపకమని తమ ధన విస్తారతను బట్టి పొగడు కొనువారికి నేనేల భయపడవలెను

'మినిస్ట్రీలు' ఆర్టికల్ పై మీరందరూ చూపుచున్న ప్రేమను బట్టి దేవునికి స్తోత్రములు. ప్రోత్సహిస్తున్న పాఠకులు, విశ్వాసులకు వందనములు. మినిస్ట్రీలు నేడు చేయవలసిన పరిచర్య ఎంతో ఉందని గుర్తెరిగి పనిచెయ్యాలి. పనివారు తక్కువ, కోతైతే విస్తారంగా ఉందని ఆనాడే తనపనిని గూర్చి ప్రభువు చెప్పిన మాటను వారు అనుక్షణం నెమరు వేసుకోవాలి. అనేకులకు ప్రభువు బోధయందు శిక్షణ ఇప్పించి ప్రభువు కొరకు పనిచేయుటకు వారికి సహకారమందించాలి. ఆ ఉద్దేశ్యంతోనే విదేశీయులైతేనేమి, స్వదేశీయులైతేనేమి, క్రైస్తవ ధనవంతులందరు మినిస్ట్రీలకు తమవంతు సాయమందిస్తున్నారని బహు ప్రాచుర్యంలో వున్న మాటగా క్రైస్తవులకు తెలుసు.

ఆలాగున కూర్చుకొన్న ధనం ప్రభువు పరిచర్యకు వారు ఎంతవరకూ వాడుతూ న్యాయం చేస్తున్నారో వారి మట్టుకువారే ఆలోచించుకోవాలి. కొన్ని మినిస్ట్రీలు కొంతైనా ప్రభువు పరిచర్యకు ఉపకరిస్తున్నాయని చెప్పవచ్చని స్థానిక కాపర్లు చెప్తుంటారు. అధికశాతం వారు స్వకార్యాలు చూచుకొనుటకే అత్యధిక ప్రాధాన్యతనిస్తారని వారి సంస్థల్లోని వారే గుసగుసలాడుతుంటారు. స్వకార్యాలకు అధికంగా ప్రాధాన్యతనిచ్చే మినిస్ట్రీలు యేసుక్రీస్తు కార్యాలేం చూస్తాయని అన్పించకమానదు లేఖన ప్రకారంగా. ఎందుకిలా జరుగుతోందని ప్రశ్నిస్తే అనేక చోట్ల ఒకే సమాధానం వస్తుంది. అదేదనగా ఒకప్పుడు ఏమీలేని అతిసాధారణ జీవితం గడిపిన వీరికి క్రీస్తుసువార్త నెపంతో అనుకోని, ఊహించని రీతిలో ఇబ్బడిముబ్బడిగా ధనం వచ్చిపడిందని చెప్తుంటారు. అందువలన ఏమైతే వారు తమ బ్రతుకుకాలంలో అందని ద్రాక్షలనుకున్నారో అవన్నియు పొందుటకు, అనుభవించుటకే అత్యాసక్తి కనబరుస్తారని విజ్ఞులు, భయభక్తులు గల క్రైస్తవులు సెలవిస్తుంటారు. సాధారణంగా శరీరాశలు, నేత్రాశలు కల్గినవారు ఆ విధంగా జీవిస్తున్నారంటే సరిపెట్టుకోవచ్చును కానీ, దేవుని ఉద్దేశాలను సంపూర్ణంగా ఎరిగిన మినిస్ట్రీల అధిపతులు అలా చేయుట ఎంతవరకు సమంజసమని విశ్వాసుల అభిప్రాయం. వారు వారి బోధలు ఎల్లప్పుడును వారి కొరకు ధనం కూర్చుకొనుటకు ఉపయోగపడే విధంగా మాత్రమే ఉంటున్నాయని పిస్తుంది. విశ్వాసులవైన మాకు మేలుకలుగునట్లు బోధలు వారు చెయ్యలేని పరిస్థితికి వచ్చినట్లు నిర్ధారించుకొనే విధంగా వారి బోధలు సాగుతున్నాయని చెప్తున్నారు విశ్వాసులు. క్రీస్తునందు బలపడేవిధంగా చెప్పుటకు వారికి సమయం ఉండుటలేదన్నట్లు ఉందంటున్నారు. క్రీస్తును బలంగా బోధించుటకు బైబిలు గూర్చి విశ్వాసులకు క్షుణ్ణంగా తెలియాలని వారు ఆలోచించాలి. అది పట్టించుకోకుండా, సొంత వ్యాపారాలకు సంబంధించిన వ్యవహారాలలో మునిగి తేలుచున్నారని వారి హడావిడి చూస్తే చాలు ఎవరైనా ఇట్టే గ్రహించగలరని విశ్వాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మినిస్ట్రీల వారిలో కూడా గ్రూపురాజకీయాలు బయలుదేరినట్లు తెలుస్తుంది. అదేనిజమైతే వారు గ్రూపు రాజకీయాలకు

### మరికొన్ని మినిస్ట్రీలు - అధిపతులుగా పరిగణింపబడుతున్న వారి వివరాలు

హార్వెస్ట్ మినిస్ట్రీస్- ప్రసన్నకుమార్ (విశాఖ- అనకాపల్లి)
గ్రేస్‌బాప్టిస్ట్ టెంపుల్/డా॥జోసెఫ్స్ స్కూల్: పాల్‌విక్టర్ (విశాఖ)
ఇన్ జీసస్ నేమ్ : సంగీతరావు (విశాఖ వరకు)
ది ఎవర్ లాస్టింగ్ గాస్పల్ మినిస్ట్రీస్ - రాబర్ట్ బడే (విశాఖ)
జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ - యు.జెడ్. ప్రభాకర్ (విశాఖ)
క్రీస్తుసంఘం (సత్యవాణి) - జాషువా గూటం (కాకినాడ)
క్రీస్తుసంఘం పేరున సేవ .... నెహెమ్యా గూటం (కాకినాడ),
బొంతు ధనరాజ్ (అమలాపురం), పాల్‌రాజ్ (చీపురుపల్లి),
ఆర్.సి.హెచ్. సద్గుణరావు (శ్రీకాకుళం)
యుసిఐఎం - జీవన్‌రాయ్ (కొండల అగ్రహారం)

స్వస్థిపలికి ప్రభువు సేవలోనున్న వారిని నడిపించు టకు ఎంత త్వరగా పూనుకొంటే అంతమంచిదని వారు గుర్తెరగాలి. ప్రభువు మనలను గ్రూపులు కట్టుటకు పిలవలేదు. గ్రూపులు కట్టుట లోకస్థుల మర్యాద, క్రైస్తవులకు కూడదు సుమా! క్రైస్తవులైతే ఐక్యత కలిగి ఉండాలని లేఖనం చెప్తుంది. ఐక్యతంటే గ్రూపులుగా విడిపోవుట కానేరదు. నేడు ఎవరెలా ఆలోచించు కుంటున్ననూ, ప్రవర్తిస్తున్ననూ ప్రభువు క్షమకు పాత్రులగుటకు కారణం ఒకప్పటి వారికి దేవునిపై గల ప్రేమేనని లేఖనాలను బట్టి గ్రహించవచ్చు. ప్రభువు కార్యాలపై మునుపటి ఆసక్తి వారు కనబర్చాలి. అలా కనపరుస్తారనే ఆయన దీర్ఘశాంతం వహిస్తున్నారేమో అని విజ్ఞులైన క్రైస్తవ పండితులు చెప్తున్నారు.

మినిస్ట్రీల అధిపతులైనా, ఎవరైనా మనందరం క్రైస్తవులమే! ఒకసారి వెలిగింపబడినవారమని గుర్తుంచుకొని బ్రతకాలి. ఆ వెలుగు మన జీవితాలలో కడవరకూ ఆరకుండునట్లు ప్రభువు రక్షణలో కొనసాగించుటకిష్టపడాలి. క్రైస్తవనాడులో వ్రాయబడుచున్నవి చదివి గ్రహించి ప్రభువుకొరకు మనందరం ఐకమత్యంగా ప్రకటించుటకు ఆయత్తపడువారిగా ఉండుటకు ఇష్టపడుదాం. క్రైస్తవ్యం మీద ఎన్నో రకాలుగా దాడులు జరుగుతున్నాయి ప్రపంచవ్యాప్తంగా. మనకున్న అన్ని అవకాశాలను, అన్ని రకాల వనరులను సద్వినియోగం చేసుకుని అందరూ ఒకరికొకరు తోడై ఉండాల్సిన తరుణం ఆసన్నమైందని గుర్తెరుగుదాం. ఒకరికోసం మరొకరు ప్రార్ధించుకుంటూ అందరూ బలపడాలేగాని విబేధించి విడిపోరాదు సుమా! ఆంధ్రా అంతటా ప్రభుసేవలో ఘనులెందరో కలరు. వారంతా కూడి ప్రభువును ప్రకటిస్తే క్రైస్తవులెంత ప్రముఖులో, ప్రేమగలవారో ప్రభుత్వాలకు తెలియుజేయువారు అవుతారు. క్రైస్తవులెంత మార్పుచెందినవారో దేశసౌభాగ్యంలో క్రైస్తవుల పాత్ర కూడా ఎంతో ఉందని నిరూపించుట ఎంతో సులువుగా అందరికీ కన్పిస్తుంది. మారుమనసుపొందిన క్రైస్తవుల శాంత స్వభావాలు ప్రస్ఫుటంగా ప్రభుత్వాలకు తెలియజేయునట్లు క్రీస్తుకు సాక్షులుగా మనముండాలని ఆశిద్దాం.

పూర్వదినాల్లో అనగా క్రీ॥శ॥ 1940-65 లో క్రైస్తవ మిషనరీలంటే ప్రజలకెంతో ప్రేమ ఉండేదనుట అతిశయోక్తికాదు. ఎందుకంటే ఆనాడు మిషనరీలు ఏర్పాటుచేసిన పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు నేటికిని సాక్ష్యంగా మనముందు విలసిల్లుచున్నాయి. అప్పుడెంతో మర్యాద ప్రజల్లో మిషనరీలకు ఉండేదనుటకు వారు స్థాపించి నిర్వహించినవి సాక్ష్యంగా కంటికి కన్పిస్తుంటే ఎవరు కాదనగలరు! ఆనాటి నిస్వార్ధసేవాగుణం నేడు లోపించిందని మనలోనే అనేకుల అభిప్రాయంగా ఉంది. స్వార్ధంతో కూర్చుకుని తమ కుటుంబాలను మాత్రమే ఉన్నత స్థితిలో ఉంచుటకు జీవితాంతం ప్రయాసపడిన వారెందరో చివరి దినాల్లో ఎటువంటి పరిస్థితిలో మరణించారో మనకు తెలియంది కాదు. ఆనాడు ప్రభువు వారిపై చూపిన ప్రేమ, కృప వారికి చివరి దినాల్లో చూపలేదందుమా? అట్లనరాదు. దేవుడు తన కార్యాలను చేయుటకు ఇష్టపడువారిని ఎల్లవేళలా ఒకేలా చూచుటకు సమర్ధులే సుమా! జీవనయాత్ర ముగించుకున్న వారి జీవితాలలో జరిగినవాటిని ఇప్పుడు జీవిస్తున్నవారు గుర్తుంచుకొని బహు జాగ్రత్తగా బ్రతకాలి. వారి జీవితాలను మనకు బుద్ధి కలుగుటకు మాదిరిగా ఎరగాలి. మనుష్యులెవరైనా దేవునికంటే గొప్పవారు కాలేరు. మనుష్యుల్ని ఘనపర్చుట మాని ప్రభువుని మన బ్రతుకు కాలమంతా ఘనపరుద్దాం!

***✶ నేనిప్పటికినీ మనుష్యులను సంతోషపెట్టువాడనైతే క్రీస్తు దాసుడను కాకయేపోవుదును.***

పైవాక్యం విశ్వాసులు బాగుగా గ్రహించాలి. మీరు మనుష్యులను ఘనపరిస్తే క్రీస్తుకు దాసులు అవలేరు. మీరు మనుష్యులను ఘనపర్చువారిగా ఉంటున్నారా? అయితే ఇప్పటినుండైనా క్రీస్తును మాత్రమే ఘనపర్చండి. ఘనతామహిమ ప్రభావములు ఆయనకే చెల్లును. మనలను రక్షించి పోషించి నడుపువారు ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే. మననోటంట పదిమాటలొస్తే ఆపదింటిలో మనుష్యులను పొగడుటకు ఎన్ని వాడుతున్నాం? క్రీస్తును పొగడుటకు ఎన్నివాడుతున్నాం? ప్రశ్నించుకుందాం! పదింటిలో ఎక్కువశాతం నాయకులపేర్లు పలుకుతున్నారా? అలాగైతే ఇకపైనైనా ఎక్కువశాతం యేసుక్రీస్తుని పలకండి. ఆనామం మనల్ని అన్నిటినుండి రక్షిస్తుందని మనం అనుక్షణం గుర్తుంచుకొని ప్రభువునందు భయభక్తులు కలిగి జీవిద్దాం! ప్రభువు మనకు అటువంటి సహాయం దయచేయునుగాక!


గమనిక : ✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.


ఆశీర్వాద, సువార్త, స్వస్థత సభలు

ఏప్రిల్ 27,28,29,30 మే 1 2007
శుక్ర, శని, ఆది, సోమ, మంగళ వారములలో
తణుకు
ప్రతిరోజు సా॥ 6.30 గం॥లకు
యస్.సి.ఐ.యమ్. గవర్నమెంట్ కాలేజీ

రోగుల కొరకు ప్రత్యేకమైన ప్రార్థనలు చేయబడును.
అందరూ ఆహ్వానితులే!

వాక్యపరిచర్య మరియు ప్రార్థన
సహో॥ హ్యారీగోమ్స్ గారు, కొయంబత్తూర్



మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా ఆంధ్రా అంతటా తెలుస్తాయని గమనించండి

మీ మాట- మా మాట

'పాఠకులపేజీ' కోసం మీ ఉత్తరాలకై వేచి వున్నాం.

'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించండి!
చందాదారులై ప్రోత్సహించండి !!
ప్రకటనలిచ్చి సహకరించండి!

ఫోన్ : 98491-34647, 0891-2760055, 9393121588

RNI APTEL/2006/17980

నా సేవకుడవైయుండుట ఎంతో స్వల్ప విషయము- యెషయా



# యు.పి.ఎఫ్. ఫౌండర్, ప్రెసిడెంట్ బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ ఆధ్వర్యంలో

## విజయనగరం జిల్లా కొత్తగంగుబూడిలో

## క్రీస్తు రక్షణ సువార్త కూటములు





క్రైస్తవనాడు విజయనగరం ప్రతినిధి: క్రీ॥శ॥ 2007 మార్చి 25,26,27: యేసుక్రీస్తు ప్రార్ధనా మందిర వార్షిక సందర్భంగా కొత్తగంగుబూడిలో మూడురోజుల క్రీస్తు రక్షణ సువార్త కూటములు యుపిఎఫ్ వారు బహు ఘనంగా జరిపారు. పాస్టరు దంపతులు కార్యక్రమం ఆసాంతం దిగ్విజయంగా జరుగునట్లు జాగ్రత్తలు తీసుకున్నారని కూటములను చూడగానే గ్రహించవచ్చు. మూడురోజులలోను సాయంకాల సమయాలందు బిషప్ డా॥కె. జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ వారు ప్రార్ధనల యందును, వాక్యమందించుట యందును బహుబలంగా వాడబడ్డారు. బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ తమ ప్రసంగంలో రక్షణను గూర్చి చెప్తూ లోకంలో మనకేం కలిగినను అవన్నియు మనలను రక్షించలేవని హితవు చెప్పారు. మనందరిని రక్షించేది వాక్యమని చెప్పారు. యేసుక్రీస్తు ఆనాడు మనందరి పాపాలకొరకు రక్తం చిందించకపోతే నేడు మనకు రక్షణ లేదని ఖండితంగా చెప్పారు. ఆ రక్షణా కార్యమే ప్రభువు ఇష్టంగా నెరవేర్చకపోతే మనపరిస్థితేంటని గుర్తు చేసారు. ఆ రక్షణను మనం జీవించియుండగానే గుర్తించాలని చెప్పారు. భూమిపై ఎంతగొప్పవారమైనను, మనకెన్నిహోదాలున్నను అవి శాశ్వతంకాదని తెలుసుకోవాలన్నారు. అవి ఎన్నున్ననూ రక్షణ కావాలంటే క్రీస్తును అంగీకరించుటే శరణ్యమని చెప్పారు. మనం జీవించియుండగా యేసుక్రీస్తు ఆధిక్యతలు గుర్తించాలని చెప్పారు. ఆయనలోనే శాంతి సమాధానాలున్నాయని గుర్తుచేసారు. క్రైస్తవులమైన మనం ఏ స్థితిలో ఉన్నామో ఒకసారి మనల్ని మనం పరీక్షించుకోవాలన్నారు. భూమిపై మనజీవితాలు పరీక్షాకాలంలో ఉన్నాయని, పరీక్షలో మనమెలా ఉన్నామో తెలుసుకోవాలని హితవు పలికారు. మూడురోజుల్లోను దేవుని గూర్చి అనేక విషయాలు తెలియజేస్తూ విశ్వాసులను బలపర్చారు. మధ్యలో ఒకరోజు ఉదయం పాస్టర్లకును హెచ్చరికాపూర్వక వాక్యాలతో బోధించారు. విన్న కాపర్లు బలపడి ప్రభువులో మరి బాగుగా ఫలించుటకు ఆమాటలెంతో ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పుకుంటున్నారు. ఇటువంటి బోధలే నేటిదినాలలో అవసరమని కూడిన వారందరూ బహు సంతోషంగా చెప్పుకుంటూ మూడురోజులయందును క్రీస్తునందానందించారు.



ఆరాధనలో విశ్వాసులు



ఆరాధనలో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ వారు

## అనకాపల్లిలో బేతనీయ ప్రార్ధన మందిరం ప్రతిష్టించిన బిషప్ డా॥కె.జాన్‌పీటర్

(యు.పి.ఎఫ్. ఫౌండర్ & డైరెక్టర్)




క్రైస్తవనాడు ప్రతినిధి, అనకాపల్లి (2007 మార్చి 16) : పాస్టర్ జి.పాల్ మరియు విశ్వాసుల కొరకు ప్రార్ధనామందిరాన్ని సుందరంగా నిర్మించి ప్రతిష్టించిన యుపిఎఫ్ కార్యాలను గూర్చి ఎంత చెప్పినను తక్కువేనని మందిర ప్రతిష్ఠకు విచ్చేసిన వారు చెప్పుకొనే విధంగా ప్రతిష్టా కార్యక్రమం జరిగింది. మందిర ప్రతిష్ట అనంతరం బిషప్ డా॥ కె. జాన్ పీటర్ తమ ప్రసంగంలో... నేటి దినాలలో సువార్తకు చాలా ప్రాముఖ్యత నివ్వాలని చెప్పారు. అధికశాతం వారు సువార్తకు బదులు ఇతర కార్యక్రమములకు అధికంగా ప్రాధాన్యత చూపుతున్నారని చెప్తూ, అదెంతమాత్రం హర్షించదగిన పరిణామం కాదని హితవు పలికారు. ఆదికాండం 6:3–6,15 వచనాలు వివరించి చెప్తూ వాక్యం ప్రకటించుటకున్న ప్రాముఖ్యతను గుర్తించాలని హెచ్చరికా పూర్వకంగా వివరించారు. మందిరాలు, వాహనాలు, ఆస్తులు, అంతస్తులే మనల్ని శాసించరాదని చెప్పారు. వాక్యమే మనల్ని నడుపుతూ మన జీవితాల్ని శాసించేదిగా ఉండాలని బోధించారు. అవన్నియు మనకు పరలోకం చేర్చవని గుర్తుచేసారు. మనం చెప్పేది విన్నవారు నమ్మితే వారినీ, మనల్ని కూడా పరలోకం చేర్చేది కేవలం వాక్యమేనని గుర్తుంచుకోవాలని ఉద్ఘాటించారు. అట్టి ధన్యత ప్రభువైన యేసుక్రీస్తు మనకిచ్చారని గ్రహించి భయభక్తులతో దేవుని కార్యాలయందు ఆసక్తి కలిగి ఉండాలని హితవుపలికారు. మనమలా చేయకపోతే దేవుడే ఇంకొకరిని లేపి తన కార్యాలను చేయించుకొన్న శక్తిమంతులని ఎల్లవేళలా మనం గుర్తుంచుకోవాలని చెప్తూ ముగించారు. ఆయన పలికిన మాటల్లో ఎంతగా వాక్యం ఇనుమడించారో ఆలకించు అక్కడున్న వారికి ఎంత బలాన్నిచ్చాయో చెప్పుటకు ఈ రాతలు చాలవు అనిపిస్తుంది.

అన్యజనులకు వెలుగుగాను నిన్ను నియమించియున్నాను - యెషయా

Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20